## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



**తొలి సమయం శ్రీరంగాపూర్ జనవరి 22**

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి. ప్రత్యేక చొరవతో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి, టౌన్ ప్రెసిడెంట్ గోవిందు, తెలుగు విష్ణు, రామచంద్రయ్య యాదవ్, బహుజన రమేష్, చెక్కులు వారి ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.వారితో పాటు వార్డు మెంబర్ ఎండి నవీద్, వార్డ్ మెంబర్ పశువుల శేఖర్, బొక్కలయ, వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్ అంజి, అబ్దుల్ సమీర్, శ్రీనివాసులు, రాజవర్ధన్, వెంకటేష్, యాదగిరి, తిరుపతయ్య, రామరాజు, రాఘవేంద్ర, నరసింహ, బోలమోని ఆంజనేయులు, ఎండి సమీర్, అజిస్ పాషా, తదితర కాంగ్రెస్ నాయకులు మరియు పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**తొలి సమయం పెబ్బేరు జనవరి 22**

జర్నలిస్టులు కానివారి పై దృష్టి సారిస్తాజిల్లా ఎస్పీ సునీత రెడ్డిటి యూ డబ్ల్యూజె (ఐజేయు )డైరీ ఆవిష్కరణవనపర్తి జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్సురభిఅన్నారు.గురువారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) డైరీ, జిల్లా అధ్యక్షులు మాధవరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్, లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం నాలుగో స్తంభం లాంటిదని,జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్తలను అందించాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యే విధంగా ఉండాలని సూచించారు. జర్నలిజాన్ని ,వాటి విలువలను కాపాడాల్సిన బాధ్యత,ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా వార్తలు అందించాలన్నారు. జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు కానివారి పై దృష్టి సారిస్తామన్నారు, జర్నలిస్టుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పనిచేసే జర్నలిస్టుల లకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నూతన అక్రిడేషన్లు వచ్చిన వెంటనే తమ పరిధిలో జర్నలిస్టులకు, గుర్తింపుగా వారి వాహనాలకు స్టిక్కర్ ను అందిస్తామని, తెలిపారు.ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు కాని




వాళ్ళు ప్రెస్ అని వాహనాలకు, అంటించుకొని తిరుగుతు న్నారని, తమ దృష్టికి వచ్చిందని, అక్రిడేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే, వాహనాలకు స్టిక్కర్ ఉండాలని తెలిపారు. జర్నలిస్టులు, సమస్య ఉన్న వార్తను మాత్రమే తమ దృష్టికి తేవాలనితెలిపారు.యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ మాట్లాడుతూవర్కింగ్ జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డు ఇవ్వాలని, జర్నలిస్టు భవన్ కు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయేలా చూడాలని,కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈకార్యక్రమంలో డి పి ఆర్ ఓ సీతారాములు, ఎస్పిపిఆర్ఓ రాజ గౌడు,జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి,రాష్ట్ర హౌస్ సైట్ కో కన్వీనర్జిశ్రీనివాసరావు ,సీనియర్ పాత్రికేయులు పోలిశెట్టి బాలకృష్ణ ,నాగేంద్ర చారి, వెంకట్ గౌడు, జిల్లా కోశాధికారి మన్యం,జిల్లాకార్యదర్శి ,కమల్ రెహమాన్ చిన్న రాజు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు పికిలి రాము, తిరుపతయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజ్, ప్రచార కార్యదర్శి రవి, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ కుమార్ కార్యదర్శి సి ఆంజనేయులు, పి.ఆర్ సీఈవో చంద్రమౌళి, లోకేష్ పాల్గొన్నారు.